ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07 .03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలో 33 వేల 500 కోట్ల రూపాయలు విలువ చేసే అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనాలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. **జన్ ఔషధీ పథకం వల్ల కోట్లాది కుటుంబాలు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గించుకోగలిగాయి అని ప్రధానమంత్రి చెప్పారు.**
3. **దేశంలో సబ్సిడీ లేని** వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతున్నట్లు చమురు మార్కెటింగ్ సంస్థలు ప్రకటించాయి.
4. అల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ విభాగంలో మన దేశానికి చెందిన లక్ష్య సేన్ సెమీ ఫైనల్స్ కి చేరుకున్నారు.

**PM DELHI PROJECTS**:

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలో సుమారు 33 వేల 500 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేయనున్నారు. ఆయన సుమారు 18 వేల 300 కోట్ల రూపాయల ఖర్చయ్యే ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులను కూడా ప్రారంభించి, శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో ఢిల్లీ మెట్రో రెండు కొత్త కారిడార్లు ప్రారంభం కానున్నాయి. అవి మజ్లిస్ పార్క్–మౌజ్‌పూర్ బాబర్‌పూర్ (పింక్ లైన్) కారిడార్ (సుమారు 12.3 కిలోమీటర్లు) దీపాలి చౌక్–మజ్లిస్ పార్క్ (మజెంటా లైన్) కారిడార్ సుమారు 9.9 కిలో మీటర్ల మేరకు నిర్మాణంలో ఉంది. ఢిల్లీ మెట్రో ఫేజ్–5A కింద 16 కిలోమీటర్లకు పైగా పొడవు కలిగిన మూడు కొత్త కారిడార్లకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (GPRA) పునర్వికాస ప్రణాళిక కింద 15 వేల 200 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు సరోజిని నగర్, నేతాజీ నగర్, కస్తూర్బా నగర్, శ్రీనివాసపురి ప్రాంతాల్లో అమలవుతాయి. ప్రభుత్వ ఉద్యోగుల ఆవాస ప్రాంతాలు, పరిపాలనా కార్యాలయాల కోసం ఆధునిక

మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ ప్రణాళిక చేపట్టబడింది.

NSD

**AMIT SHAH-UTTARAKHAND**:

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు **ఉత్తరాఖండ్** రాష్ట్రంలోని హరిద్వార్‌కు ఒకరోజు పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాలుగేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న **"జన్-జన్ కీ సర్కార్: చార్ సాల్ బేమిసాల్"** కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విజయాలను ప్రదర్శించే ప్రదర్శనను అలాగే కొత్త క్రిమినల్ చట్టాలపై రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కూడా అమిత్ షా శంకుస్థాపన చేస్తారు.

NSD

**DAY PREZ-WEST BENGAL**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్‌లోని **సిలిగురి** చేరుకున్నారు. ఆమె పర్యటన సందర్భంగా **ఇంటర్నేషనల్ సాంతాల్ కౌన్సిల్** నిర్వహిస్తున్న **9వ అంతర్జాతీయ సాంతాల్ కాన్ఫరెన్స్** కార్యక్రమానికి హాజరవుతారు. పశ్చిమ బెంగాల్‌లోని **బాగ్డోగ్రా** విమానాశ్రయంలో ఆమెకు గిరిజన వ్యవహారాల శాఖ కేంద్ర సహాయ మంత్రి దుర్గాదాస్ యూకే స్వాగతం పలికారు.

NSD

**LPG-PRICE HIKE**:

దేశంలోని మెట్రో నగరాల్లో సబ్సిడీ లేని గృహ వినియోగ LPG గ్యాస్ సిలిండర్ ధరలను 60 రూపాయలు పెంచినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర 853 రూపాయల నుంచి 913 రూపాయలకు పెరిగింది. ముంబైలో కొత్త ధర 912 రూపాయలు 50 పైసలు కాగా, కోల్‌కతాలో 939 రూపాయలు, చెన్నైలో 928 రూపాయలు 50 పైసలుగా నిర్ణయించినట్లు Indian Oil Corporation తెలియజేసింది. అలాగే వాణిజ్య LPG సిలిండర్ ధరలను కూడా 115 రూపాయలు పెంచారు. కొత్త ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వచ్చాయి.

NSD

**PIB-FACT CHECK SITHARAMAN**:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 22 వేల రూపాయల పెట్టుబడితో నెలకు 10 లక్షల

రూపాయల లాభం వస్తుందనే పెట్టుబడి పథకాన్ని ప్రకటించారని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న పోస్టు అసత్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. Press Information Bureau ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఈ వార్తను నకిలీదిగా పేర్కొంది. ఈ తరహా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం గాని ఆర్థిక మంత్రి ప్రకటించలేదని తెలిపింది. ప్రజలు అధికారిక వనరుల నుంచి మాత్రమే సమాచారం తీసుకోవాలని, ధృవీకరించిన తర్వాత మాత్రమే షేర్ చేసుకోవాలని సూచించింది.

NSD

**GOYAL-NDC**:

రక్షణ అంతరిక్ష రంగాలలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ మార్పుకు దేశంలోని MSMEలు కీలక చోదకశక్తిగా నిలుస్తున్నాయని, ఇవి భారతీయ ఆవిష్కరణలను అంతర్జాతీయ సప్లయ్ చెయిన్లతో అనుసంధానిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ 66వ కోహోర్ట్ సభ్యులను ఉద్దేశించి 'భారత తయారీ రంగ భివృద్ధి - ప్రభుత్వం విధానాల పాత్ర' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందించిన 'వేగం, నైపుణ్యం, స్కేల్' అనే సూత్రం ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన నొక్కి చెప్పారు. దీనితో పాటు, భారతదేశ స్వయం సమృద్ధి ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు సెమీకండక్టర్లు  క్లీన్ ఎనర్జీ వంటి రెండు వ్యూహాత్మక రంగాలపై కూడా మంత్రి దృష్టి సారించారు.

NSD

**PM - JAN AUSHADHI DIWAS**:

ఈరోజు జన ఔషధి దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి భారతీయ జనఔషధి పరియోజన ద్వారా ప్రయోజనం పొందిన వారందరికీ ఆయన సోషల్ మీడియా పోస్టులో శుభాకాంక్షలు తెలిపారు. జనౌషధి కేంద్రాల ప్రభావాన్ని ప్రస్తావిస్తూ... కోట్లాది కుటుంబాలు ఆరోగ్య ఖర్చులను తగ్గించుకొని సరైన చికిత్స, ఔషధాలు పొందుతున్నాయని చెప్పారు. తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని ఆయన తెలియజేశారు.

NSD

**DR S JAISHANKAR**:

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్ 2026 సందర్భంగా పలు దేశాల నాయకులతో సమావేశమయ్యారు. శ్రీలంక, భూటాన్, మారిషస్, కెన్యా, మాల్టా, సీషెల్స్, రువాండా దేశాల విదేశాంగ మంత్రులతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

NSD

**GOVT-NEWS CHANNEL TRP**:

వార్తా ఛానెళ్ల టెలివిజన్ రేటింగ్ పాయింట్ల (TRP) నివేదికలను నాలుగు వారాల పాటు తక్షణమే నిలిపివేయాలని బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (BARC)ని ఆదేశించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం నేపథ్యంలో కొన్ని టీవీ న్యూస్ ఛానెళ్లు అనవసరమైన సంచలనం, ఊహాజనిత కథనాలను ప్రసారం చేస్తున్నాయని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటువంటి కవరేజీ సాధారణ ప్రజలలో, ముఖ్యంగా ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారి స్నేహితులు కుటుంబ సభ్యులలో భయాందోళనలను సృష్టించే అవకాశం ఉందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 4 వారాల పాటు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు TRP పై నిషేధం అమలులో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

NSD

**LS-SPEAKER DISCUSSION**:

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన తీర్మానంపై ఈ సోమవారం సభ చర్చ చేపట్టనుంది. బడ్జెట్ సమావేశాల రెండో విడత ఈనెల 9వ తేదీన ప్రారంభం కానుంది. గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల మొదటి విడతలో, స్పీకర్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు అవిశ్వాస నోటీసును అందజేశాయి. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, డీఎంకే, వామపక్షాలు, ఇతర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు ఈ నోటీసుపై సంతకం చేశారు. కాంగ్రెస్ సభ్యులు మహమ్మద్ జావేద్, కె సురేష్, మల్లు రవి ఈ నోటీసును ప్రవేశపెట్టనున్నారు. ఈ తీర్మానం చర్చకు వచ్చినప్పుడు ఓం బిర్లా సభా కార్యక్రమాలకు అధ్యక్షత వహించకుండా సభ్యులతో పాటు కూర్చుంటారు.

NSD

**DAY-WEST ASIA CONFLICT**:

పశ్చిమ ఆసియాలో జరుగుతున్న తీవ్ర ఘర్షణ ఈ రోజు **ఎనిమిదో రోజుకు** చేరుకుంది. United States, Israel Iran మధ్య వైమానిక దాడులు, డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. గత నెల 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ సహా పలువురు సైనిక కమాండర్లు మరణించడంతో ఉద్రిక్తతలు మరింతగా పెరిగిన సంగతి శ్రోతలకు తెలుసు. అమెరికా అధ్యక్షుడు Donald Trump పరిపాలన ఇజ్రాయెల్‌కు **151 మిలియన్ డాలర్ల ఆయుధ విక్రయానికి** అనుమతులు ఇచ్చారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మహిళలు, పిల్లలు సహా **1,332 మంది ఇరాన్ పౌరులు** మరణించారని యునైటెడ్ నేషన్స్ లో ఇరాన్ రాయబారి Amir Saeid Iravani తెలియజేశారు. **Operation Epic Fury** కింద ఒక వారం లోపల **3 వేలకుపైగా లక్ష్యాలపై దాడులు** జరిగాయని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలియచేసింది.

NSD

**BADMINTON**

ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ పోటీలో పురుషుల సింగిల్స్ లో మన దేశానికి చెందిన లక్ష్యాసేన్ సెమీ ఫైనల్స్ కి చేరుకున్నారు. క్వార్టర్ ఫినల్స్ లో లక్ష్యా చైనాకు చెందిన లీ షిఫెంగ్ ను ఓడించారు. ప్రపంచ నంబర్ 12 క్రీడాకారుడు లక్ష్యాసేన్ సెమీ ఫైనల్స్ లో కెనడా కు చెందిన విక్టర్ లాయి తో తలపడతారు.

NSD

**SWATI DP-I 07.03.2026**

**PM DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple development projects worth around 33 thousand 500 crore rupees in New Delhi tomorrow. Mr Modi will inaugurate and lay the foundation stone of Delhi metro projects worth about 18 thousand 300 crore rupees. He will inaugurate two new corridors of the Delhi Metro. These include the Majlis Park-Maujpur Babarpur (Pink Line) corridor of around 12.3 kilometres and the Deepali Chowk-Majlis Park (Magenta Line) corridor of around 9.9 kilometres. Prime Minister Modi will also lay the foundation stone for three new corridors under Phase five-A of the Delhi Metro, covering a route length of over 16 kilometres. Mr Modi will also inaugurate and lay the foundation stone of multiple projects worth 15 thousand 200 crore rupees under the General Pool Residential Accommodation (GPRA) Redevelopment Plan. Spread across key locations such as Sarojini Nagar, Netaji Nagar, Kasturba Nagar and Sriniwaspuri, these projects are part of the Government's ambitious

programme to modernize GPRA colonies and create world-class infrastructure for Government employees and administrative offices.

<><><> **CB/BHANU/0837 HRS**

**SWATI::ANJALI MP-I 07.03.2026**

**AMIT SHAH-UTTARAKHAND**

Union Home and Cooperation Minister Amit Shah will be on a day-long visit to Haridwar in Uttarakhand today. Mr. Shah will address the programme "Jan-Jan Ki Sarkar: Chaar Saal Bemisaal" being organised to mark four years of the state government. On the occasion, the Home Minister will also inaugurate an exhibition showcasing the achievements of the state government, as well as a state-level exhibition focused on the new criminal laws. During the visit, Mr. Shah will also inaugurate and lay the foundation stone for several key development projects related to the state's growth.

<><><>**SAKSHI SINGH,DEHRADUN,MAIL,0804**

**BS DP-I 07.03.2026**

**DAY PREZ-WEST BENGAL**

President Droupadi Murmu has reached Siliguri in West Bengal. During her visit, the President will grace the 9th International Santal Conference, being organised by the International Santal Council in a short while. Union Minister of State for Tribal Affairs Durgadas Uikey received President Droupadi Murmu on her arrival at Bagdogra in West Bengal.

<><><> **BHUPENDRA/CB/DIPENDRA/1158**

**BS DP-I 07.03.2026**

**LPG-PRICE HIKE**

Oil marketing companies have increased the prices of non-subsidized domestic LPG gas cylinders by 60 rupees, across metropolitan cities in the country. As per Indian Oil Corporation Limited (IOCL), the price for a 14.2 kilogram gas cylinder has been increased from 8 hundred 53 rupees to 9 hundred 13 rupees in Delhi. The new rates for LPG cylinders in Mumbai will be 9 hundred 12 rupees and 50 paise, 9 hundred and thirty nine rupees in Kolkata and 9 hundred twenty eight rupees and fifty paise in Chennai. According to the IOCL, rates of commercial LPG gas cylinders have also been increased by 115 rupees. The revised prices of LPG gas cylinders have come into effect from today.

**<><><>SAKLEN/SHIVANG/1009 HRS**

**BS DP-I 07.03.2026**

**PIB-FACT CHECK SITHARAMAN**

The government has refuted a social media post claiming that Union Finance Minister Nirmala Sitharaman is promoting an investment instrument offering returns of 10 lakh rupees per month on an investment of 22 thousand rupees. The Fact Check Unit of the Press Information Bureau has termed these claims fake. It said that the Finance Minister or Central Government has not endorsed any such scheme. The government has urged the citizens to always rely on official sources for information and verify them before sharing.

**><><>SAKLEN/1213**

**SWATI MP-I 07-03-2026**

**GOYAL-NDC**

Commerce and Industry Minister Piyush Goyal highlighted the rapid rise of India's startup ecosystem in the defence and space sectors. The Minister stressed that this transformation is being powered by the country's MSMEs, which are integrating Indian innovation into global supply chains. Mr Goyal was addressing participants of the 66th cohort of the National Defence College in New Delhi on the theme 'Boosting India's Manufacturing Sector: Role of Government and Policy'. He emphasised Prime Minister Narendra Modi's mantra of speed, skill, and scale as a key driver of India's success in self-reliance within the defence sector. Mr Goyal also focused on two strategic sectors of semiconductors and clean energy to further drive India's self-reliance journey. <><><>**CB/AMAN/0439 HRS**

**BS DP-I 07.03.2026**

**PM - JAN AUSHADHI DIWAS**

Prime Minister Narendra Modi extended his greeting to the countrymen on the occasion of Jan Aushadhi Diwas today. In a social media post, Mr Modi wished all those who have been positively impacted by the Pradhan Mantri Bhartiya Janaushadhi Pariyojana. Highlighting the impact of Jan Aushadhi Kendras, the Prime Minister said that countless families are saving on healthcare expenses and receiving proper treatment. He added that the initiative reflects the government's commitment in ensuring citizens with access to quality medicines at affordable prices.

**<><>SAKLEN/ROHAN/1007HRS**

External Affairs Minister Dr S Jaishankar met leaders of various countries on the sidelines of Raisina Dialogue 2026 in New Delhi. Dr Jaishankar held bilateral talks with his counterparts from Sri Lanka, Bhutan, Mauritus, Kenya, Malta, Seychelles and Rwanda. In a social media post, Dr Jaishankar informed that during his meeting with Foreign Minister of Sri Lanka, Vijitha Herath, the two leaders held a warm discussion on their bilateral ties and regional situation. He asserted that Vision MAHASAGAR and Neighbourhood First continue to guide their endeavours.

**SWATI MP-I 07-03-2026**

**GOVT-NEWS CHANNEL TRP**

The Government has directed the Broadcast Audience Research Council (BARC) to immediately suspend the reporting of television rating points for news TV channels for four weeks. According to the directive, Ministry of Information and Broadcasting said, some TV news channels are displaying unwarranted sensationalism and speculative content amid the ongoing Israel-Iran conflict. The Ministry said, such coverage can potentially create panic among the general public, especially people with friends and family in the affected areas or those living there. The directives said, the suspension would remain in force for four weeks or until further directions, whichever is earlier.

<><><>**CB/AMAN/0458 HRS**

**SWATI MP-I 07-03-2026**

**LS-SPEAKER DISCUSSION**

The Lok Sabha is scheduled to take up a resolution seeking removal of Speaker Om Birla on Monday. Second leg of the Budget Session will begin from 9th of this month. During the first leg of the Budget Session last month, Opposition had submitted a no-confidence notice to the Secretary General of the Lok Sabha, seeking the removal of the Speaker, accusing him of acting in a partisan manner. It was signed by 118 MPs including Members from Congress, Samajwadi Party, DMK, Left and others. The notice will be moved by three Congress members, Mohamed Jawed, K Suresh and Mallu Ravi. If the motion is taken up, Mr Birla will not preside over the proceedings. Instead, he will sit among members while the House debates the resolution. Meanwhile, the BJP and the Congress have issued a three-line whip to their Lok Sabha MPs, directing them to be present in the House from 9th to 10th March.

<><><> **CB/ANUPAM/ANAND/0456**

**DAY-WEST ASIA CONFLICT**

The intense military conflict in West Asia has entered its eighth day today, escalating into a wider regional confrontation as United States, Israel, and Iran continue with new wave of airstrikes, and drone attacks. Tensions escalated in the region after a joint US-Israel military striked Iran on 28th of last month, killing Iran Supreme Leader Ayatollah Ali Khamenei and other military commanders, prompting a fierce retalitary attack by Tehran. Amid the esclating tensions, US President Donald Trump's

administration approved a new 151 million US dollars arms sale to Israel. Airstrikes hit the Iranian capital in the early hours today. A video circulating on social media showed Tehran's Mehrabad Airport on fire following the strikes. Explosions were heard and smoke was seen in the eastern and western parts of Tehran. The reports came shortly after the Israeli military announced it was carrying out a new wave of attacks on Tehran. Iran's UN ambassador Amir Saeid Iravani said that one thousand 332 Iranian civilians, including women and children, have been killed in US-Israeli airstrikes. He alleged that the United States and Israel have deliberately targeted civilians and civilian infrastructure across Iran. He reitered that Iran will continue to exercise its right to self-defence. US Central Command has announced a major intensification of its military campaign, confirming that thousands of strikes have been conducted on targets inside Iran over the past week. In a statement, US Central Command said that US forces have struck over 3 thousand targets in the first week of Operation Epic Fury. United States President Donald Trump has ruled out any deal with Iran and called for its unconditional surrender. In a social media post yesterday, Mr. Trump said, US and its allies will work tirelessly to bring Iran back from the brink of destruction, making it economically bigger, better, and stronger than ever before.

**<><><>AISHWARYA/BHUPENDRA/IANS/ANI/PTI/1153 HRS**

**IN BADMINTON**

In Badminton, Lakshya Sen has stormed into the Men’s Singles semi-finals of the prestigious All England Open Championships in Birmingham. Lakshya defeated China’s Li Shifeng in the quarterfinal last night.